క్లుప్తంగా

కేంద్ర మంత్రి సంజయ్‌ని కలిసిన జగన్‌రెడ్డి



కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో జగన్‌రెడ్డి

గన్నేరువరం: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లోని కార్యాలయంలో ఆదివారం బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి కలిశారు. గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల ప్రజలకు అనువుగా మానేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రిడ్జి నిర్మాణంతో దూరభారం తగ్గడంతో పాటు మండలం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలుగు టీచర్‌కు సన్మానం



అశ్వినిని సన్మానిస్తున్న ప్రముఖులు

హుజూరాబాద్: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల తెలుగు టీచర్ ఎం. అశ్విని ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలో తన వ్యాసరచనలను ప్రదర్శించారు. సభా వేదికపై తన రచనలను ప్రదర్శించగా సభికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి రమణ, మండలి బుద్ధ పద్మప్రసాద్, పద్మ విభూషణ గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ఇళ్ల సర్వేలో అధికారులు

శంకరపట్నం: మండలంలోని ఊరూరా ఆదివారం పంచాయతీ, రెవెన్యూ ఉద్యోగులు ఇందిరమ్మ ఇంటి సర్వే చేశారు. మండల వ్యాప్తంగా ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నవారి వారి వివరాలు నమోదుచేస్తున్నారు. కేశవపట్నం గ్రా మంలో ఇందిరమ్మ ఇంటి సర్వేను తహసీల్దార్ భాస్కర్ పరిశీలించారు.

అంకూస్ కళ్లు సజీవం

జమ్మికుంట: పట్టణానికి చెందిన డాక్టర్ జీడి అంకూస్ ఆదివారం గుండెపోటుతో మృతిచెందగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో మృతుడి నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఎల్వీపీఐ బ్యాంక్‌కు తరలించారు. భార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుళ్లు శిల్పా, రుతీషాతోపాటు సహకరించిన వంగల రమేశ్, కౌన్సిలర్ రావికంటి రాజు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికెసి శివనందయ్య, కిరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

మసీదు ప్రారంభం



మసీదును ప్రారంభిస్తున్న సయ్యద్‌షా

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నిర్మించిన మసీదును ఆదివారం ఖాజీపేట దర్గా అధ్యక్షుడు హజ్రత్‌సయ్యద్‌షా మత పెద్దలతో కలిసి ప్రారంభించారు. కేశవపట్నం గ్రామానికి చెందిన మన్సూర్, జాకీర్, వాజిద్ నూతనంగా ఎగ్బాల్‌బియాబాని పేరిట మసీదును నిర్మించారు. గులాం అఫ్జల్‌బియాబాని, రఫాయి ఖాద్రీ, జాకీర్, జహంగీర్,అబిద్ పాల్గొన్నారు.

తప్పొప్పులు సవరించాలి

కరీంనగర్: సదరంలో తప్పు ఒప్పులను సవరించాలని దివ్యాంగుల పట్టభద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగలి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం కలెక్టర్ ప్రాంగణంలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల దివ్యాంగులకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని కోరారు. మహిళా దివ్యాంగులకు కరీంనగర్‌లో వసతి గృహం, విద్యార్హతతో సంబంధం లేకుండా దివ్యాంగులకు త్రీ వీలర్ వెహికల్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



మహాపడి పూజ నిర్వహిస్తున్న గురుస్వాములు, మాలధారులు



తలంబ్రాలను అందజేస్తున్న శ్రీరామదాసు భక్తమండలి సభ్యులు

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం పదునెట్టాంబడి మహా పడిపూజ ఆలయ అర్చకుడు సుమన్‌శాస్త్రి, గురుస్వామి చింతం సత్యనారాయణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పద్దెనిమిదోసారి అయ్యప్పదీక్షాపరుడు పావురాల రమేశ్ పదునెట్టాంబడి మహాపడి జరిపించారు. కార్యక్రమంలో అయ్యప్పదీక్షాపరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: అపరభద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవి చెల్పూర్ గ్రామానికి చెందిన శ్రీరామదాసు భక్త మండలి రామదాసు తిరుపతి స్వయంగా పండించిన వడ్లను వచ్చే శ్రీరామనవమిన శ్రీసీతారామకల్యాణానికి తలంబ్రాలను గోటితో ఒలిచి జమ్మికుంటలోని శ్రీరాజరాజేశ్వర సేవా సమితికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి





హుజూరాబాద్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల, మానకొండూర్‌లో జెండా ఎగరవేస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలో ఆదివారం ప్రపంచ మాదిగ దినోత్సవాలు మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, పది శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, నాయకులు రొంటాల సుమన్, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాశ్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, మోరె సతీశ్, రాజేశ్వర్, సారయ్య, మేకల మల్లేశ్, అంబాల రవీందర్, ఇమ్మడి కమలాకర్, రుద్రారపు రవితేజ, మానేటి సంపత్, గాజుల సంపత్, మొలుగూరి కొమురయ్య, బొడ్డు ఐలయ్య, అరికిళ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూరులో ఆదివారం ప్రపంచ మాదిగ దినోత్సవాలను నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా వచ్చి తూర్పు దర్వాజా వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు చేరుకున్నారు. అనంతరం మాదిగ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కొండ్ర సంపత్, గసిగంటి సంపత్, రొడ్డ అంజయ్య, రామగిరి అంజయ్య, కొండ్ర వెంకట స్వామి, మోదుంపల్లి బాబు,జేరిపోతుల సునీల్,అనిల్, కషిపాక శ్రీనివాస్, రామగిరి రాజు, అరెపల్లి సుమన్, పాపయ్య, సంపత్ ముకుందం, సంజీవ్, రొడ్డ పద్మ అనిత, స్వప్న, మల్లికా, ఇరుగురాల రాజమల్లమ, పద్మ, రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



మాట్లాడుతున్న ఇమ్మడి కిరణ్, తదితరులు

హుజూరాబాద్: రాష్ట్రంలో ఏబీసీడీ వర్గీకరణ తక్షణం చేపట్టాలని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం(మాస్)జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి కిరణ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ వర్గీకరణ చేయకపోవడం వల్ల జాతికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాజీలేని పోరాటాలు చేస్తుందని, కులాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొంత మంది దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సైతం లెక్కచేయకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశంలో నాయకులు రొంటాల బుచ్చయ్య, రొంటాల కుమార్, కట్కూరి అరవింద్, కొమ్ముల విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నాయకుల నివాళి



మన్మోహన్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్: యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. దేశానికి మన్మోహన్‌సింగ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్, నాయకులు పర్లపెల్లి నాగరాజు, ఇమ్రాన్, శనిగారం తరుణ్ కుమార్, మార్క సురేందర్, నరేష్, సందీప్, నవీన్, మేకల రాజుకుమార్, సందీప్, చల్లూరి విష్ణువర్ధన్, పంజాల రాజుగౌడ్, శివమణి, మధుకర్, రావుల సురేందర్, గణేష్, సంపత్, వంశీ, కృష్ణంరాజు, అక్లేశ్, రాజు, సందీప్, బన్నీ, మనోజ్, రామిజ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 పదో తరగతి విద్యార్థులు గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట చేరి యోగక్షేమాలను తెలుసుకుంటూ చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన హెచ్‌ఎం కుర్మాచలం వెంకటరంగయ్య, ఉపాధ్యాయులు విష్ణు ప్రసాద్, రంగాచార్య, అశోక్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

వాహనాల తనిఖీ

వీణవంక: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి సీఐ కిశోర్, ఎస్ఐ తోట తిరుపతి డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులు బాధ్యులవుతారని, ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బామండ్ల చందు, ఉపాధ్యక్షుడిగా రాజయ్య, మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, కార్యదర్శిగా మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా భూమయ్య, రాంనరేష్, ప్రచార కార్యదర్శులుగా కనుకయ్య, మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, అనిల్, రమేష్, తిరుపతి, రమేష్, నర్సయ్య, మల్లయ్య, శేఖర్, బాలయ్య, శ్రీను, సుదర్శన్, అజయ్, వంశీ నియామకమయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాబు, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, కల్లెపల్లి సురేశ్, గౌరవ అధ్యక్షుడు బామండ్ల రవీందర్, సలహాదారులు బామండ్ల మొండయ్య పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ



నియామకపత్రం అందజేస్తున్న రవీందర్

రామడుగు: మండలంలోని రుద్రారం బీజేపీ 99వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఓరుగంటి మహేశ్‌ను కమిటీ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నియామకం పత్రాన్ని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కట్ట రవీందర్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిట్టవేని అంజిబాబు, శ్రీనివాసాచారి, కొంరయ్య, సత్తయ్య, శేఖర్, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా సాయి



నియామకపత్రం అందుకుంటున్న సాయి

హుజూరాబాద్: హైదరాబాద్‌లోని ధనుంజయ గార్డెన్‌లో ఆదివారం తెలంగాణ చేనేత వేదిక పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన కుడికాల సాయి నియామకమయ్యారు. ఈమేరకు సంఘం బాధ్యుల చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం సాయి మాట్లాడుతూ... పద్మశాలీ కుటుంబాలకు తనవంతుగా ఆర్థిక సాయం చేస్తూ పద్మశాలీల అభ్యున్నతి కోసం పాటుపడుతూ సేవలు అందిస్తున్నానని, నమ్మకంతో పదవి అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట జీపీ పరిధి బీసీ కాలనీలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన గేట్‌వాల్వ్ గుంత ప్రమాదకరంగా ఉంది. ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో పడిపోయే అవకాశముందని అధికారులకు పలుమార్లు సమస్య తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన యువకుడు మామిడాల నాగరాజు, కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతపై మూతను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రావణ్‌కుమార్, ఎంపీవో, రామడుగు, సెల్ నంబర్: 92912 41882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సాధించిన మెడల్స్‌తో విద్యార్థులు

హుజూరాబాద్: హన్మకొండలో ఇటీవల జరిగిన కియో జపాన్ షాటోకాన్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజురాబాద్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు బహుమతులు సాధించినట్లు గ్లోబల్ షాటోకాన్ కరాటే దూ ఇండియా జిల్లా అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. ఎస్కే సాదుల్లా బాబా కటాస్‌లో గోల్డ్ మెడల్, జున్ను కావ్య, ఎండీ. హుమేరా, తస్లీమ్, జి.నక్షత్ర, సిహెచ్.సాయి చరణ్ సిల్వర్ మెడల్స్ సాధించారని పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కరాటే మాస్టర్‌ను పలువురు అభినందించారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

వీణవంక: గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రన్నింగ్, షాట్‌పుట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆదివారం కృష్ణారెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులతో పరిచయ అనంతరం మాట్లాడారు. 20 క్రీడా జట్లతో పాటు 150 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని, క్రీడలు ఎంతో గుర్తింపునిస్తాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, నరసింహారాజు, యూత్ క్లబ్ అధ్యక్షుడు నాని, రాయవేన తిరుపతి, దూలం నరేశ్, శంకర్, పూదరి కుమార్, దూలం సురేశ్, ప్రశాంత్, అనిల్ తదితరులున్నారు.

చేనేత కార్మికుల నివాళి



హుజూరాబాద్: మండలంలోని ఇందిరానగర్ శాలపల్లి గ్రామంలో ఆదివారం పద్మశాలీ చేనేత కార్మిక విగ్రహ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత కార్మికుడి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, నాయకులు చిలుకమారి శ్రీనివాస్,సంగెం సత్యనారాయణ,ఆడెపు సమ్మయ్య,కొక్కుల సమ్మయ్య,గుండేటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

హుజూరాబాద్: పట్టణ శివారులోని కేసీ క్యాంపు వద్ద ఆదివారం రాత్రి కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు. శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గొరవేని శ్రీనివాస్, ముద్రకొండ సతీశ్ బైక్‌పై స్వగ్రామం వెళ్తుండగా వెనుక నుంచి టాటా ఏసీ ఆటో వేగంగా ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను స్థానికులు వెంటనే 108లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి, పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

కేశవపట్నం మెయిన్‌రోడ్డుపై

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మెయిన్‌రోడ్డుపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌కో రిటైర్డ్ ఉద్యోగి యాదగిరి గాయపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు... కేశవపట్నం గ్రామం నుంచి బైక్‌పై వెళ్తుండగా మరో బైక్ ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన యాదగిరిని ఆస్పత్రికి తరలించారు.

రాజీవ్ రహదారిపై

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ వద్ద రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన దోమల శేఖర్ (30), జ్యోత్స్న బైక్‌పై కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరారు. సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో మహాత్మానగర్ వద్దకు రాగానే బైక్ అదుపు తప్పడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ప్రమాదంలో జ్యోత్స్న తీవ్ర గాయాలపాలు కాగా శేఖర్ స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు ఇద్దరినీ కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

గంగాధర: కరీంనగర్ నుంచి లింగంపల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు... పెగడపెల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన ఆకుల గంగయ్య (70) పనినిమిత్తం కరీంనగర్ వెళ్లి తిరిగి స్వగ్రామం వస్తుండగా మధురానగర్ సమీపంలో గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే బస్సులో గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.

మద్యం పట్టివేత

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని పిట్టలవాడకు చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయం కొనసాగిస్తుండగా ఆదివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. రూ.మూడువేలకు పైగా విలువ చేసే మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశామని సీఐ వరంగంటి రవి తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

జమ్మికుంట : చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి ఆదివారం రాత్రి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట గ్రామంలోని పెద్దమ్మగుడిలో ఇటీవల చోరీ జరిగింది. జగిత్యాల జిల్లాకు చెందిన చైతన్య అలియాస్ మణికంఠ, సిద్దిపేట జిల్లాలోని నంగునూర్‌కు చెందిన బోదాసు అశోక్ చోరీకి పాల్పడ్డారని ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ వివరించారురు. ఇద్దరి నుంచి పెద్దమ్మగుడిలో చోరీ చేసి రూ.15,850 విలువ గల సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని సీఐ రవి తెలిపారు.

కొత్తగట్టులో సీపీఐ జెండా ఆవిష్కరణ



సీపీఐ జెండా ఎగరేస్తున్న బోయిని అశోక్, నాయకులు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో ఆదివారం సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిన అశోక్ ఎగురవేశారు. నల్గొండలో సోమవారం జరిగే మహాసభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, దేవయ్య, నరేశ్, లక్ష్మణ్, తిరుపతి, సారయ్య, ఐలయ్య, రాజయ్య, రవీందర్ రెడ్డి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.